# కర్నూలు । నంద్యాల వార్త

17 ఆగస్టు , 2022 బుధవారం పేజీలు 4


## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం ; ఎమ్మెల్యే



ఎంపీడీో జగన్‌మోహన్‌రెడ్డి, ఎంఈఓ మొయినుద్దీన్, హాల్వి బసవ, చెన్నప్ప, వల్లూరు మర్రేగౌడ, బసప్ప, సోమశేఖర్, సిద్దేష్, పాల్‌దినకరన్, ఆయాశాకల అధికా రులు పాల్గొన్నారు.

**కౌతాళం, ఆగస్టు16, ప్రభాతవార్త ;** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రాలయం ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు వై.బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని మండలంలోని మరళి గ్రామంలో నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా, ఏవైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికి అందజేస్తున్నారన్నారు. గ్రామంలోని లబ్ధిదారులకు అందిన పథకాల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం నేరుగా మీ ఖాతాలకు జమ చేయడం ద్వారా ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శక పాలన అందిస్తుందన్నారు. అన్నివర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల అన్నివర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమరేష, నాయకులు వెంకటరామి రెడ్డి, మండల నాయకులు ఆత్రేగౌడ, రామన్న గౌడ, మాబుసాబు, భీమిరెడ్డి, ఏడీఏ,

---

### మచ్చలేని నాయకుడు..
## కోట్ల విజయభాస్కర్‌రెడ్డి



**ఆదోని రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** కీ.శే పెద్దాయన కోట్ల విజయభాస్కర్‌రెడ్డి మాజీ ముఖ్యమంత్రి, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు గాను, కేంద్ర మంత్రి గాను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో అనేక కీలక పదవులకు వన్నె తెచ్చిన మచ్చలేని నాయకుడు అని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బి నీలకంఠప్ప అన్నారు. మంగళవారం స్వర్గీయ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి 102వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ముందుగా స్థానిక భీమాస్ కూడలిలో ఉన్న కోట్ల విజయభాస్కర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీలకంఠప్ప మాట్లాడుతూ పెద్దాయన కోట్ల విజయభాస్కర్‌రెడ్డి కర్నూలు జిల్లాకు ఎల్ఎల్‌సిలో లెవల్ కెనాల్ ఆధునీకరణం చేసి కోడుమూరు వరకు ఆయకట్టు రైతులకు నీరందించాడు. ప్రతి గ్రామంలో పాఠశాలలు నెలకొల్పి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు చదువుకునేందుకు ఎంతో కృషి చేశారన్నారు. ఉమ్మడి ఏపిలో మద్యపాన నిషేదం అమలు పరిచిన ఏకైక కాంగ్రెస్ పార్టీ నాయకుడని కొనియాడారు. అలాగే రాష్ట్రంలో రూ.1.90పైసలకే ప్రజా పంపిణీ ద్వార 1కేజీ బియ్యం అందించిన ఏకైక నాయకుడు కోట్ల విజయభాస్కర్‌రెడ్డి అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి దిలీప్ దోకా, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మారుతిరావు, తాయన్న, జైరాం, హుసేన్ భాష, మద్దిలేటి, మణిక్‌రాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

---

**పేదలకు ఇంటి స్థలాల కేటాయింపుతో పాటు పక్కాగృహాలను ప్రభుత్వం మంజూరు చేసింది. పేదలకు స్వంత ఇంటి నేరవేర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పని చేస్తున్నారు. అయితే క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ధమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇంటి స్థలాలను కేటాయించిన జగనన్న కాలనీలలో గృహల నిర్మాణాలకు అవసరమైన సిమెంటు, ఇసుక, ఇతర సామాగ్రిని అందుబాటు ఉంచాలని ఇచ్చిన ఆదేశాలు ఆచరణలో కనిపించడం లేదు. ఇంటి నిర్మాణానికి కావాల్సిన నీటి సౌకర్యాన్ని ట్యాంకులను ఏర్పాటు చేసి నీటిని నింపి అందుబాటులో ఉంచాలని పాలకుల మాటలు ఆచరణలో చేతలలో అగుపించడం లేదు. జగనన్న కాలనీలకు పట్టిన నీళ్ళ గ్రహణంపై ప్రభాతవార్త కథనం.**

**ప్యాపిలి ప్రభాతవార్త :**

• వివరాలు 2లో





## జగన్న కాలనీకి.. గ్రహాణం..!

- ట్యాంకులలో కనిపించని చుక్కనీరు
- ప్రవేటు ట్యాంకర్ల ద్వార నీటి కొనుగోలు
- ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు
- మంజూరు కాని బిల్లులు.
- మాటలు తప్ప కనిపించని చేతలు

మండల కేంద్రమైన ప్యాపిలి పట్టణ సమీపంలో పేదప్రజలకు దాదాపు 900 మందికి ఇంటి స్థలాలను కేటాయించారు. పట్టాలు ఇచ్చిన వారందరికి పక్కాగృహాలను మంజూరు చేశారు. జగనన్న కాలనీల్లో గృహల నిర్మాణాలకు కోట్లాది రూపాయలను కేటాయించినట్లు ముఖ్యమంత్రి ప్రకటనలు నీటి మూటలుగా మారాయని చమత్కరిస్తున్నారు. మొదటి విడతలో కేటాయించిన 412 గృహాలలో 150 గృహలు నిర్మాణంలో ఉన్నాయి. అదే విధంగా రెండవ విడలో 127 మందికి గృహాలను కేటాయించినప్పటికి అనుమతులు మంజూరు కాలేదు. అధికారులు మాత్రం కుంటిసాకులతో ఇళ్ల మంజూరుపై దాటవేస్తున్నారు. జగనన్న కాలనీలో గృహల నిర్మాణాలను వేగవంతం చేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు లబ్దిదారులు వెంట పడి నిర్మాణాలను ప్రారంభించారు.

---



### నాలుగు మాసాలు దాటినా..
## అంగుళం కదలని మార్కెట్లు..!

- పశువుల సంతలపై నిబంధనలు కాగితాలకే పరిమితమా..? మాసాలు దాటినా ఆచరణకు వచ్చేదెన్నడు..?
- పురపాలక శాఖ అధికారుల అలసత్వమో..?లేక చేతివాటమో..!?
- సామాన్యప్రజలకు తప్పని ట్రాఫిక్ తిప్పలు..
- ఎవరు ఎటుపోతేనేమీ..షరా మామూలే అంటున్న అధికారులు
- అందినకాడికి దోచుకుంటున్న గుత్తేదారులు..!

2లో

**ఆదోని, ఆగస్టు 16, ప్రభాతవార్త :** 2022/23కు సంబంధించి మార్చి నెల 26వ తేదీన మున్సిపల్ కౌన్సిల్ హాలులో జరిగిన ఝాన్సీ లక్ష్మీభాయ్ కూరగాయల మార్కెట్, పశువుల సంత, గొర్రెల సంత బహిరంగ వేలంపాట కార్యక్రమం జరిగిన విషయం అందరికి విధితమే. గతంలో కోవిడ్‌కి ముందు జేయల్‌బి మార్కెట్టు రూ.83లక్షలు, గొర్రెల సంత రూ.6లక్షల 95వేలు వేలంపాట జరిగితే కోవిడ్ ప్యాండమిక్ ఇయర్ కాకుండ అంతకు ముందు కోటికిపైగా వేలంపాట జరిగినా 2022/23సంవత్సరానికి కోవిడ్ లేదు ఏమీలేని ఆర్థిక సంవత్సరానికి గాను జేయల్‌బి మార్కెట్టు కోటి రూపాయల వరకు, పశువుల సంత రూ.25లక్షల వరకు, గొర్రెల సంత రూ.10లక్షల వరకు పలుకుతుందని ప్రజలు, ప్రజాసంఘాలు, రాజకీయ విశ్లేషకులు మార్చి నెలలో అంచనాలు వేసుకుని ఉంటే..?తూతూ మంత్రంగా సర్కారివారి పాట జరిపిన అధికారులు సర్కారువారి పాటనుపై నుంచి కిందకు, కింద నుంచి పైకు తర్జనభర్జన చేసి జేఎల్‌బి 75లక్షల50 వేలకు, గొర్రెల సంత రూ.6లక్షల45వేలు, పశువుల సంత రూ.16లక్షల75వేలకు సర్కారి వారి పాట నడిచి పాతవారికి పలుకుబడి ఉన్న వారికి అధికారులు పట్టం కట్టారు. అంతా తారుమారు చేసి దక్కించుకున్న టెండరుదారులపై, మునిసిపాలిటీ అధికారులపై సర్కారు వారి పాటను ఇష్టమొచ్చినట్లు జరిపారని వేలంపాట జరిగిన మరుసటి రోజే(నియమ నిబంధనలు తుంగలో తొక్కారు)అని ప్రభాతవార్త కథనంలో వచ్చిన విషయం కూడ పాఠకులకు విధితమే.

---

## గుట్టుచప్పుడు కాకుండా గుట్కా..!

- నంద్యాల్లో విస్తరించిన వ్యాపార కేంద్రాలు
- టర్నోవర్ నెలకు రూ.2 కోట్ల పైమాటే
- గుట్కా నియంత్రణలో పోలీసుల వైఫల్యం



2లో

**నంద్యాల క్రైం, ఆగష్టు 16, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా కే ంద్రలో నిషేధిత గుట్కా గుట్టుచప్పుడు కాకుండా వ్యాపారాలు సాగిస్తున్నారు. నంద్యాల ప్రాంతాల్లో గుట్కా వ్యాపారం విస్తరించి పోయింది. గుట్కా వ్యాపారాలకు నంద్యాల కేంద్రంగా మారింది. ప్రజల ఆరోగ్యాన్ని చింద్రబంద్రం చేస్తు ధనాం ధ్యేయంగా నంద్యాల ప్రాంతంలో గుట్కా సూరులు రోజు రోజుకు పెట్రేగిపోతున్నారు. జిల్లాలో గుట్కా వ్యాపారులు చాపకిందనీరులా పలు వీధుల్లో రవాణా చేస్తునన్నారు. గుట్కా అక్రమార్కుల వ్యాపారాలు నెలకు రూ. 2 కోట్ల పైమాటే నిషేదిత గుట్కా, ఖైనీలను ప్రభుత్వ ం నిషేధించింది. అయినా గుట్కా వ్యాపారులకు నవనందుల కోటా అడ్డాగా మారింది. పోలీసుల నిఘా ఉన్నప్పటికి వ్యక్తులకు పై ఎత్తులు వేస్తు, కిరాణాషాపులకు..

---

## తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు : మంత్రి

- : అధికారుల నిర్లక్ష్యంతో నష్టపోతున్న రైతులు : ఎమ్మెల్యే శిల్పా
- : రైతులకు పరిహారం రావడం లేదు: పత్తికొండ ఎమ్మెల్యే
- : నిజమైన పేదలకు ఇళ్లు మంజూరు చేస్తాం : కలెక్టర్
- : నీటిని ఒడిసి పట్టాలి : జడ్పీ చైర్మన్ వై.పాపిరెడ్డి.

2లో





**కర్నూలు జిల్లా పరిషత్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** రక్షిత మంచినీటి పథకాల నిర్వహణను ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు సక్రమంగా చేపట్టి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని రాష్ట్ర ఆర్థిక శాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం కర్నూలు జిల్లా పరిషత్ సమావేశ భవనంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బుగ్గన్న రాజేంద్రనాథ్ రెడ్డి, పాణ్యం, నంద్యాల, నందికొట్కూరు, పత్తికొండ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, శిల్పా రవి చంద్ర కిషోర్‌రెడ్డి, ఆర్థర్, కంగాటి శ్రీదేవి, ఎమ్మె ల్సీలు చల్లా భగీరథరెడ్డి, ఇసాక్, కర్నూలు, నంద్యాల జిల్లా కలెక్టర్లు పి.కోటేశ్వర రావు, మనుసూర్ జిలానీ సమూన్ రెండు జిల్లాల జెసిలు, జెడ్పీ సిఇఒ వెంకట సుబ్బయ , జి.నాసం రెడ్డి, డిప్యూటీ సిఇఒ భాస్కర్ నాయుడు, వివిధ శాఖల అధికారులు, జడ్పీటిసిలు, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ వై.పాపిరెడ్డి ప్రారంభోపన్యాసం చేశారు. జడ్పీ సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయం, నాడునేడు, వైద్య ఆరోగ్యం అనే నాలుగు ప్రధానంగా అంశాలను ఏజెండాగా నిర్ణయించామని తెలిపారు. ఈ ఆయా శాఖల ప్రగతి నివేదికను జడ్పి సిఇఒ వెంకట సుబ్బయ్య సమావేశంలో చదివి వినిపించారు. ఈ సంర్భంగా మంత్రి బుగ్గన్న రాజేంద్రనాథ్ రెడ్డి ముఖ్యోపన్యాసం చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు చూడాలన్నారు. ఎక్కడైనా సమస్యలుంటే నివేదికలు తయారు చేసి పంపాలన్నారు. సిపిడబ్ల్యుఎస్ పథకాల్లో 20-30 ఏళ్ల నాటి ట్యాంకు ఉంటున్నాయని, అవి శిథిలావస్థకు ఉంటే వాటిని రిపేరు చేయాలన్నారు. చీరాల ఇసుకతో ఫిల్టర్ బెడ్ల ద్వారా నీరు శుద్ధి చేయాలన్నారు. ఇసుక క్వాలిటీ లేదని సాకుతో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు నిర్లక్ష్యంగా ఉండటం తగదన్నారు. వాటర్ ట్యాంకుల్లో వాటర్‌ప్యూరిఫైర్ పెయింట్ వేసి మరమ్మతులు చేయాలని సూచించారు. చిప్పగిరి , మద్దికెర మండలాల్లో నీటి సమస్యపై ప్రజా ప్రతినిధులు ఫోన్లు చేసినా అధికారులు నిర్లక్ష్యంగా వహించడం సరైందికాద న్నారు. ఆర్‌డబ్ల్యుఎస్, జెజెఎం వర్కుల్లోకాంట్రాక్టర్లు తమ కాంట్రాక్టును వెనక్కు తీసుకున్న వారి జాబితాను తయారు చేసి ఇవ్వాలన్నారు. కొత్తపల్లి మండలంలో నీటి మునక పొలాల విషయంలో నిజమైన రైతులకు కాకుండా భోగస్ పేర్లు వస్తున్నాయని, వాటిని సమగ్రమైన పరిశీలించి రైతులకు న్యాయం చేయాలన్నారు. కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా కేవలం పంట రుణాలు మాత్రమే ఇస్తారని, వాటి ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు రావన్నారు.

**ఆర్‌డబ్ల్యుఎస్, జెజెఎం వర్కులు అధికారులు క్యాన్సల్ చేయిస్తున్నారు : ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి**

ఆర్‌డబ్ల్యుఎస్, జెజెఎం వర్కులను కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించక ముందే అధికారులు రేట్ల పెరుగుతున్నాయని, వర్క్‌ను క్యాన్సల్ చేయిస్తున్నారన్నారు. ఇలా చేస్తే వర్కులు ఎలా జరుగుతాయన్నారు. ప్రజలకు తాము ఏమి సమాధానం చెప్పలని ప్రశ్నించారు.

---

## 'నైతిక రాజకీయాల' దిక్సూచీ 'కోట్ల'

- : 'డోన్'లో ఘనంగా 'కోట్ల' జయంతి వేడుకలు
- : పార్టీలకతీతంగా కదలివచ్చిన 'వేర్వేరు వర్గాలు'
- : ఆశయాలను కొనసాగిద్దామన్న టిడిపి ఇన్‌చార్జి
- : టిడిపి, కాంగ్రెస్, కోట్ల అభిమానుల 'ఘననివాళి'
- : నిజాయితీ నేత పుట్టబోడంటూ వక్తల ప్రసంగం
- : 'కోట్ల కుటుంబ' ఔన్నత్యానికి ఐక్యంగా పనిచేద్దాం

2లో



**డోన్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** నేటి తరంతోపాటు వచ్చే వందేళ్ళ రాజకీయ వారసత్వానికి కూడా దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి అనుసరించిన నైతికత, నిజాయితీ రాజకీయాలు 'ఒక దిక్సూచీ'యని వైరివర్గాల నేతలు కొనియాడారు. ఆయన రాజకీయాల్లో అనుసరించిన విధానం, తనను నమ్ముకున్న వారికి ఆయన నేర్పించిన రాజకీయ పాఠాలు నేటితరంవారిని ఎందరినో రాజకీయాల్లోకి ప్రవేశించేలా చేసిందని అంతటి మహనీయుడు ఆశించిన ఆశయాలను కొనసాగించేందుకు కంకణబద్ధులం కావాలని పిలుపునిచ్చారు. కోట్ల కుటుంబం ఔన్నత్యాన్ని, ఆ కుటుంబ వారసత్వాన్ని రాజకీయాల్లో మరింత ముందుకు ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరుకూడా ఐక్యంగా ఉంటూ మున్ముందు మరింతగా కృషిచేయాల్సిన అవసరం ఎంతైనావుందనికూడా నేతలు అభిప్రాయపడ్డారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి జయంతి వేడుకలను డోన్ పట్టణంలోని జిల్లా పరిషత్ అతిథి గృహం ఆవరణం సమీపంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కోట్ల విగ్రహానికి పూలమాలలువేసి అంజలి ఘటించిన అనంతరం అక్కడే నిర్వహించిన సభలో వైరివర్గాలకు చెందిన నాయకులు, కోట్ల అభిమానులు, వివిధ రాజకీయపార్టీల నేతలు పాల్గొన్నారు. ఈసందర్భంగా సభలో టిడిపి ఇన్‌చార్జి దర్మారం సుబ్బారెడ్డి మాట్లాడుతూ పల్లెనుంచి ఢిల్లీదాకా కోట్లను కొనియాడే నేతలే తప్ప ఏ ఒక్కరుకూడా విమర్శించేందుకు అవకాశం ఇవ్వలేదన్నారు. అందుకే ఆయనను మచ్చలేని మహానేతగా అన్ని పార్టీల నేతలు అభివర్ణిస్తారని అన్నారు. ఎందరినో రాజకీయాలను పరిచయం చేసిన ఘననేతయని అటువంటి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తున్న కోట్ల కుటుంబంను ఆదరించి...

---



### పత్తి ధర..
## రోజురోజుకు పైపైకి

**- రెండో ముంబైగా పేరుగాంచిన ఆదోని**

ఆదోని రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి ధర రోజురోజుకు పెరుగుతూ వస్తుంది. మంగళవారం పత్తి ధర రూ.11,909లు రికార్డుస్థాయిలో ధర పలికిందని మార్కెట్‌యార్డు కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పత్తి ధర రోజురోజుకు పెరగడంతో మార్కెట్‌యార్డుకు అధిక సంఖ్యలో పత్తి మార్కెట్‌యార్డుకు వచ్చింది. మార్కెట్‌యార్డుకు 488లాట్స్ 2199క్వింటాళ్ల పత్తి రాగా గరిష్ట ధర రూ.10,581లు, కనిష్ట ధర రూ. 5,469లు పలికింది. అయితే ఈ పత్తి ధర సెప్టెంబరు నెలవరకు ఇదే ధర కొనసాగవచ్చని వ్యాపారస్తులు అంచనా వేస్తున్నారు. రైతన్నలు కూడ ఇదే ధర దొరికితే బాగుంటుందని హర్షం వ్యక్తం చేస్తునా న్నరు.

---

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



**సి బెలగల్, ఆగష్టు, 16, ప్రభాతవార్త:** సి బెలగల్ గ్రామానికి చెందిన రైతు తన పొలంలో పురుగుల మందు తాగి హత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం వెలుగు చూసింది. పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం బెలగల్ గ్రామానికి చెందిన మద్దికెర తిరుపతయ్య(49) తనకున్న 3.5 ఎకరాల పొలంలో సాగు చేస్తు కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు. ప్రతి యేటా పంటలు సక్రమంగా రాకపోగ, పంటలకు గిట్టుబాటు ధరలు రాకపోవడంతో చేసిన అప్పులు తీర్చలేనేమో అనే బెంగతో సోమవారం సాయంత్రం ఆత్మహత్యకు పాల్పడగా వెంటనే కర్నూలు ప్రభుత్వం వైద్యశాలకు తరలించారు. మంగళవారం ఉదయం చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు తెలిపారు. మృతినికి భార్య ఇద్దరూ కుమారులు ఉన్నారు. భార్యా లక్ష్మిదేవి ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివాంజల్ తెలిపారు.

## యువకుని ఆత్మహత్య

**ప్యాపిలి ఆగస్టు16ప్రభాతవార్త:** ప్యాపిలి పట్టణంలోని శ్రీరామటాకీసు వీధికి చెందిన చెట్నేపల్లె లక్ష్మినరసింహ(18) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు సిఐ రామలింగమయ్య తెలిపారు. పెద్దపూజర్ల పోలిమేర వద్ద ఉన్న పొలాలలో చెట్టుకు ఉరివేసుకుని వేలాడుతుండగా అటువైపు వెళ్ళిన స్నేహితులు గుర్తించి తల్లితండ్రులకు సమాచారాన్ని అందించారని పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారని, వైద్యసిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్ల చికిత్స నిమిత్తం డోన్ ప్రభుత్వాసుపత్రిలకి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యసిబ్బంది తెలిపారని వివరించారు. తమ కుమారునిది ఆత్మహత్య కాదని, కేసు నమోదు చేసుకుని తగిన విచారణ జరిపించాలని మృతుని తల్లితండ్రులు ఇచ్చిన పిరా యదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, పోస్టుమార్టం రిపోర్టు వచ్చిన తరువాత అన్ని కోణాలలో విచారిస్తామని సిఐ రామలింగమయ్య తెలిపారు.

# తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు : మంత్రి

(మొదటి పేజీ తరువాయి)
కౌలు రైతులకు ఇచ్చే బ్యాంకు రుణాల ద్వారానిజమైన రైతులు ఇబ్బందులు పడుతున్నారని, బ్యాంకులకు తగు సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మార్కాపురం, సల్కాపురం గ్రామాల్లో గతంలో ఎల్ఎల్సి ద్వారానీరు వచ్చేవని ఇప్పుడు రాకున్నా ఆ భూములు ఇరిగేషన్ ల్యాండుగా ఉండటంతో రైతులకు ఇబ్బందిగా మారిందన్నారు. వాటిని నాన్ ఇరిగేషన్లోకి మార్చాలని కోరారు.

**క్రాప్ ఇన్సూరెన్స్లో అందరు రైతులకు పరిహారం రావడం లేదు: కంగాటి శ్రీదేవి, పత్తికొండ ఎమ్మెల్యే**
మద్దికెర మండలంలోని పలు గ్రామాల్లో పంట నష్టపరిహారం 30 శాతం మంది రైతులకు మాత్రమే వచ్చిందని, మిగిలిన 70 శాతం మంది రైతులుపరిహారంపై ఎలాంటి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. టెక్నికల్ సమస్యల వల్ల రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలని కోరారు.

**చెంచులకు ఉపాధి కల్పించాలి : ఆర్థర్, నందికొట్కూరు ఎమ్మెల్యే**
కొత్తపల్లి మండలంలో జానాల గూడెం తదితర గ్రామాల్లో రైతులు సాగు చేసుకుంటున్న పొలాల్లో ఆంక్షలు పెట్టడంతో వారి జీవనోపాధి దెబ్బతిన్నది.వారి జీవనం దుర్భరంగా ఉంది. గ్రామాల్లో కనీసం కరెంటు కూడా ఉండదు. అధికారులు వీలైతే భూమిపై హక్కు కల్పించాలి. అధికారుల తప్పిదానికి రైతులు బలవుతున్నారు: శిల్పి రవిచంద్ర కిషోర్రెడ్డి, ఎమ్మెల్యే గోస్పాడు మండలంలో వ్యవసాయ అధికారుల తప్పిదం వల్ల రైతులు నష్టపోతున్నారు. పంట నష్టం నమోదులో నాన్ ఇరిగేషన్ భూమి ఉన్న చోట ఇరిగేషన్ అని సెలక్టుచేయడంతో రైతులకు పరిహారం రాకుండా పోతుందన్నారు. రైతులకు ఎలాగైనా న్యాయం చేయాలన్నారు.

**జిల్లాలో నీటి సద్వినియోగం చేసుకుందాం: జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి**
వర్షాల వల్ల వచ్చిన నీటిని వడిసి పట్టేందుకు ప్రాజెక్టులను నింపి నిలిపి జిల్లాను కోనసీమగా మార్చుదామని జడ్పీ చైర్మన్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు పిలుపునిచ్చారు.ప్రాజుక్టులు లేక జిల్లాలో వర్షం నీరు సముద్రం పాలు అవుతుందని, అవకాశం ఉన్న చోట ప్రాజెక్టుల నిర్మాణానికి స్థలాలను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. నీటిని నిలిపితే రైతులే కాకతాగునీరు, వ్యవసాయం రంగం అభివృద్ధి చెందుతుంన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అందుకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

**ప్రజా ప్రతినిధులు సమస్యల ఏకరువు :**
అవుకు-ఓబులాపురం రస్తా పూర్తిగా అధ్వానంగా తయారయిందని, సబ్ కెనల్ సరిగ్గా లేదని ఎమ్మెల్యే చల్లా భగీరథ రెడ్డి సభ దృష్టికి తెచ్చారు. అవుకులో ప్రభుత్వ కార్యాలయాలన్నా ఒకే చోట ఉన్నాయని, వాటికి ప్రహరీ లేకపోవడంతో అసాంఘిక కార్యకళాపాలు జరగుతున్నాయన్నారు.

**నిజమైన పేదలకు గృహ నిర్మాణంపై ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించాలి : కలెక్టర్ పి.కోటేశ్వరరావు**
గుడిసెలు లేని రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని, ప్రజా ప్రతినిధులు నిజమైన లబ్ధిదారులకు అవగాహన కల్పించి దరఖాస్తు చేసుకునేలా అవగాహక కల్పించాలన్నారు. సర్వే చేసి నిజమైన వారికి ఖచ్చితంగా స్థలం, ఇళ్లు కట్టి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

సి.బెళగల్ హాస్టల్ కరెంటు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు : మునెప్ప, సి.బెళగల్ ఎంపిపి.
సి.బెళగల్లో ఉన్న హాస్టల్లో 600 మంది దాకా విద్యార్థులున్నారు. ఆ హాస్టల్కు కరెంటు బిల్లు పెండింగ్ ఉండటంతో విద్యుత్ కట్ చేశారు. రాత్రిపూట చీకటితోకాలం వెళ్లదీస్తున్నారని రాష్ట్ర మంత్రి బుగ్గన్న దృష్టికి తెచ్చారు.సమావేశంలోనే విద్యుత్ అధికారుకారులతో మాట్లాడి విద్యార్థుల భవిష్యత్ దృష్టా వారికి మినహాయింపు ఇవ్వాలనిఎస్ఈకి విజ్ఞప్తి చేయడంతో చెప్పిన 2 గంటల్లోనే కరెంటు సరఫరా చేయించారు. దీంతో సమావేశంలో ముగిసేలోపు ఇచ్చిన మాట నిలబెట్టామని, విద్యుత్ అధికారులకు సమావేశంలో అందరికి తరుపున ధన్యవాదములు తెలిపారు. గ్రామల్లో తాగునీరు, రోడ్లు, వైద్యం, నాడు నాడు పనుల్లో సరిగ్గా జరగడం లేదని తుగ్గలి, మద్దికెర, హాలహర్వి, కొత్తపల్లి, నందికొట్కూరు, కర్నూలు, ఓర్వకల్లు జడ్పీటిసిలు సమావేశం దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా వీలైంత త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని సంబంధిత అధికారులు సమాధనం ఇచ్చారు. సమావేశంలో పంచాయతీ రాజ్, ఎస్ఇ సుబ్రహ్మణ్యం, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఇ, వ్యవసాయ శాఖ జెడి వరలక్ష్మి, డిఎంహెచ్ఓ రామగిడ్డయ్య, తదితర అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# 'నైతిక రాజకీయాల' దిక్సూచీ 'కోట్ల'

(మొదటి పేజీ తరువాయి)
అభిమానించాల్సిన అవసరం అందరికీ వుందన్నారు. ఎంతోమంది ఆ కుటుంబం చలవవల్లనే రాజకీయాల్లోకి వచ్చారని అందుకే ఆ కుటుంబ ఔన్నత్యం కోసం వారి వారసులైన కోట్ల సూర్యప్రకాష్రెడ్డి, కోట్ల సుజాతమ్మల రాజకీయ ఉన్నతికి అందరం కలసికట్టుగా వుంటూ వారి అభ్యున్నతి పాటుపడాలని పిలుపునిచ్చారు.

**'కోట్ల'కోసం కలసివచ్చిన 'నేతలు':**
కోట్లను అభిమానించే నాయకులు వేర్వేరు పార్టీల్లో, ఒకే పార్టీలో ఉంటూ వేర్వేరు గ్రూపులుగా ఉన్నప్పటికి కోట్ల జయంతిని నిర్వహించేందుకు మాత్రం అందరూ కలసికట్టుగానే తరలివచ్చి ఒకే వేదికపైనుంచి అంజలి ఘటించడం విశేషం. జయంతి సభలో టిడిపి ఇన్చార్జి దర్మారం సుబ్బారెడ్డితోపాటు మాజీ జడ్పీటిసి వలసల రామక్రిష్ణ, పట్టణ టిడిపి అధ్యక్షులు సిఎం శ్రీను, ప్రజావైద్యశాల మల్లికార్జున, కోట్లను అభిమానించే కోట్ల వర్గీయ నేతలు సీనియర్ న్యాయవాది భాస్కర్ నాయుడు, ఓబులాపురం శేషిరెడ్డి, చాటకొండ ఓంప్రకాష్, బాబూలాల్, మిన్నల్లా, వెంకటేశ్వరరెడ్డి, కన్నపుకుంట విష్ణు తదితరులంతా కలసికట్టుగానే హాజరై అంజలి ఘటించారు. వైరివర్గ నేతలంతాకూడా కోట్ల నిజాయితీ రాజకీయాలను కొనియాడరు.

**జయంతిసభలో భిన్నమైన ప్రసంగాలు:**
కోట్ల జయంతి సందర్భంగా అందరూ ఆయనను కొనియాడుతూనే ప్రస్తుతం నెలకొన్న రాజకీయాలను ప్రస్తుతించడం హాజరైనవారికి కొంత అసహనాన్ని కల్గించింది. సీనియర్ న్యాయవాది భాస్కర్నాయుడు అట్టడుగునవున్నవారిని సైతం రాజకీయంగా ఎదిగేలా చేసిన మహనీయుడు విజయభాస్కర్రెడ్డియని అన్నారు. బిసి సామాజికవర్గానికి చెందిన ఆర్యి రవికుమార్కు ఎంఎల్ఏ టిక్కెట్ ఇచ్చిన నేత కోట్లయని అంతటి విలువలు నేడు సన్నగిల్లాయన్నారు. ఇందుకు ప్రతిగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామక్రిష్ణ మాట్లాడుతూ కోట్ల భాస్కరుడికి ప్రియశిష్యుల్లో ఒకరైన దర్మారం సుబ్బారెడ్డిని వచ్చే ఎన్నికల్లో గెలిపించుకునేందుకు అందరూ కలసికట్టుగా పనిచేయాలని కోరారు. కోట్ల చాటున రాజకీయాలను పుణికిపుచ్చుకున్న దర్మారంను గెలిపించుకోవడం అవసరమని గుర్తుచేసారు. అదేవిదంగా వైకాపా ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని సైతం జయంతిసభలో పాల్గొన్న నేతలు విమర్శించారు. తామెక్కరే చేసినట్టుగా మంత్రి బుగ్గన చెప్పున్నారని కోట్ల కుటుంబం, కెయి కుటుంబం డోన్ నియోజకవర్గానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేసిందని వలసల రామక్రిష్ణ గుర్తుచేసారు. కార్యక్రమంలో కోట్ల అభిమానులు టైలర ఖాజా, లారీ బాషా, గుండాల జయ రాముడు, గోసానిపల్లి తిమ్మయ్య, చనుగొండ్ల శ్రీరాములు, వెంకటనాయునిపల్లి మనోహర్, టిడిపి మండల అద్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు, కన్నపుకుంట మధుసూదన్రెడ్డి, ఎల్ఐసి శ్రీరాములు, కెడి ప్రభాకర్, యాపదిన్నె సర్పంచ్ రామిరెడ్డి, అబ్బిరెడ్డిపల్లి గోవిందు, కన్నపుకుంట గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్పార్టీ ఆధ్వర్యంలో 'జయంతి'**
కాగా కాంగ్రెస్పార్టీ ఆధ్వర్యంలో కోట్ల విజయభాస్కర్రెడ్డి జయంతిసభను వేరుగా నిర్వహించారు. పార్టీ డోన్ నియోజకవర్గ కోఆర్డినేటర్ గార్లపాటి మద్దిలేటి ఆధ్వర్యంలో కోట్ల విగ్రహానికి పూలమాలలువేసి అంజలి ఘటించారు. రైతు పక్షపాతి విజయభాస్కరుడని కొనియాడారు. కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి జనార్దన్, సీనియర్ న్యాయవాది పి శివరామక్రిష్ణ, ప్యాపిలి మండల అద్యక్షులు సుబ్బుయాదవ్, పట్టణ అద్యక్షులు గోపినాథరావు, ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, కోట్ల అభిమానులు నరేంద్రాచారి, హుస్సేన్బాషా, లారీ బాషా, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీకి గ్రహణం..

**(మొదటి పేజీ తరువాయి)** అక్కడి నుండి లబ్దిదారులకు ఇంటి నిర్మాణంలో సినిమా కష్టాలతో పాటు నీటికష్టాలు ప్రారంభం కావడంతో లబోదిబో మంటున్నారు. కాలనీలో నీటి సౌకర్యం కోసం పది ట్యాంకులు ఏర్పాటు చేసినప్పటికి ట్యాంకులలో నీళ్ళు మాత్రం లేవు. దీనితో బేస్మట్టం, ఆర్సి వరకు, ఆర్సి వేసిన నిర్మాణాలకు అవసరమైన నీళ్ళులేక చేసేదేమి లేక దిక్కుతోచని స్థితిలో ప్రవేటు ట్యాంకర్ల ద్వార లబ్ధిదారులు నీటిని తీసుకుని వస్తున్నారు. ప్రతి రోజు నీటి ట్యాంకు కోసం మూడు వందల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వచ్చిందని వాపోతున్నారు. జగనన్న కాలనీలో నీటి సరఫరా కోసం పైపులైన్లు వేయడం కొన్ని రోజులకే పైపులు పోవడం జరుగుతున్నదని తెలిపారు.

**సిమెంట్ కొరత:** జిల్లాలో అతి పెద్ద మండలమైన ప్యాపిలిలో గృహనిర్మాణశాఖ కార్యాలయం లేదు. కార్యాలయం లేకపోవడం వల్ల లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారు. జగనన్న కాలనీలో గృహ నిర్మాణదారులకు అవసరమైన సిమెంటు దొరకడం లేదు. లబ్దిదారులకు సిమెంట్ కొరత తీవ్రంగా ఉంది. సిమెంటును పట్టణం నుండి తరలించాలంటే ఆటోలు కిరాయిలకే సరిపోతుందని వాపోయారు. గృహనిర్మాణాలలో సమస్యలను చెప్పుకోవాలంటే డోన్కు వెళ్ళాల్సిందేనని, ప్యాపిలిలో కార్యాలయంను ఏర్పాటు చేయాలని పలుమార్లు విన్నవిస్తున్నప్పటికి పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైన అధికారులు స్పందించి జగనన్న కాలనీలో నీటికొరత, సిమెంటు కొరత లేకుండ చర్యలు తీసుకోవాలని లబ్దిదారులు కోరారు.

## గుట్టుచప్పుడు కాకుండా గుట్కా..!

**(మొదటి పేజీ తరువాయి)** పాన్షాపు బంకులకు, పాన్డబ్బాలు ఇతర సామాగ్రీ తరలించే బ్యాగులలో గుట్కాను చేరవేస్తున్నారు. గత నెలమూడు నెలల క్రితం గుంతకల్లు రైలుమార్గం నుంచి గుట్కా తరలిస్తు రూ.2 లక్షల విలువగల చేసే గుట్కా ప్యాకెట్లతో పోలీసులకు పట్టుపడ్డారు. ఒకప్యాకెట్ రూ.10 నుంచి 20 వరకు అంటే డబుల్గా విక్రయాలు జరుపుతున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో బంకులు, కిరాణాకొట్టులు సిగరెట్ల షాపుల్లోని బహిరంగంగా గుట్కా ఖైనీలు విక్రయాలు జరుపుతున్నారు. నంద్యాల రైల్వేస్టేషన్, అర్టీసి బస్టాండ్, ఆత్మకూరు బస్టాండ్, నందమూరినగర్, మసీదు ఏరియా, గాంధీచౌక్, దబ్బారాల మసీదు ఏరియా, శ్రీనివాసనగర్, పద్మావతీనగర్, టెక్కె, నూనెపల్లె, తదితర ప్రాంతాల్లో వ్యాపారాలు విచ్చలవిడిగా సాగుతున్నట్లు సమాచారం. నంద్యాల జిల్లాను కేంద్రంగాచేసుకొని గుంటూరు, చిత్తూరు, పొరుగురాష్ట్రమైన తమిళనాడు, కర్నాటక తదితర ప్రాంతాల నుంచి వాహనాల్లో, రైలు మార్గాల్లో మూడవ కంటికి కనబడకుండా పెట్టి రవాణా చేస్తున్నారు. నంద్యాలకు వచ్చేసరిగా గుట్కాప్యాకెట్ సంచులను విభజించి వ్యాపారదరికి చేరుస్తున్నట్లు సమాచారం. ప్రతిమండల కేంద్రంలోని ప్రాంతాల్లో గుట్కా కమిషన్ ఏజెంట్లు ఉంటారు. బండిఆత్మకూరు, ఆళ్లగడ్డ, కోవెలకుంట్లు, బిపిఎల్, పాణ్యం, వెలుగోడు, చాగలమర్రి, ఆత్మకూరు, నందికొట్కూరు ప్రాంతాలకు ఏజెంట్ల ద్వారా విక్రయాలు జరుపుతున్నారు. గుట్కాకు అలవాటు పడ్డ వారు కొన్నికొన్ని పేర్లతో పాన్మసాలను కలిపి విక్రయాలు చేస్తున్నారు. పోలీసుల కళ్లుగప్పి అక్రమంగా గుట్కా, పాన్మసాలను తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా యువత, విద్యార్థులు సైతం పెద్దలు కూడ గుట్కాను వాడుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా నిఘాయంత్రాంగం అక్రమంగా ఇతర ప్రాంతాల నుంచి తరలిస్తున్న విక్రయదారులపై నిఘాతో నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.

# నాలుగు మాసాలు దాటినా.. అంగుళం కదలని మార్కెట్లు..!

**(మొదటి పేజీ తరువాయి)** అప్పట్లో అధికారులు వారు చేసిన పనిని కప్పి పుచ్చడానికి,ప్రజల కళ్లకు గంతలు కట్టడానికి వేలంపాటలోనే వేలంపాటదారులకు నియమనిబంధనలు పెట్టామని,జేఎల్బి మార్కెట్టు,ఆర్ఆర్ లేబర్ కాలనీకి,గొర్రెల సంత శిరుగుప్ప చెక్పోస్టు వద్దకు,పశువుల సంత ఎమ్మిగనూరు బైపాస్ రోడ్డుకు మార్చాలని ఈ నియమనిబంధనలు అంగీకరిస్తేనే వేలంపాటకు రండి,టెండర్ తీసుకున్న తరువాత యదాస్థానంలో ఉన్న మార్కెట్టులు మార్చకపోతే టెండరులో మీరు కట్టిన లక్షల డిపాజిట్ అమౌంటు కూడ తిరిగి ఇవ్వబోమని,టెండరు రద్దు చేసి వేలంపాట మరలా నిర్వహిస్తామని వేలంపాటలో కాగితాలు చూపించారు కూడాను. (నియమ నిబంధనలు తుంగలో తొక్కారు)అని ప్రభాతవార్తలో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు,ఎందుకు తగ్గించవలసి వచ్చిందోనని వివరంగా పత్రిక ప్రకటనలు ఇచ్చి రిమాండర్ (స్పందన) కూడ పైస్థాయి అధికారులు అందించారు. అక్కడవరకు అంతా బావుంది కానీ మరి నాలుగు మాసాలైనా నేటికీ,ఈనాటికి అంగులం కూడ కదలకుండ మార్కెట్టులు పట్టణ నడిబొడ్డులోనే యధాస్థానంలోనే టెండరు వేసినవారు జరుపుకుంటున్నా అధికారుల కళ్లకు కనిపించడం లేదా..?కళ్లకు గంతలు కట్టుకున్నారా..?లేదా కళ్లుండి కబోదులుగా ఉండిపోయారానని పట్టణంలో ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ఇప్పటివరకు మున్సిపాలిటీలో వేలంపాట దక్కించుకున్న వారిపై చర్యలెందుకు తీసుకోలేకపోతున్నారు..?టెండరు రద్దు ఎందుకు చేయలేకపోతున్నారు..?సామాన్య ప్రజలపై అయితే చెత్తపన్ను కట్టకపోతేనే పారా తీసుకుని వచ్చి కనెక్షన్ కట్ చేస్తామని బెదిరించే అధికారులు సంవత్సరకాలంలో నాలుగోవంతు ముగిసినా చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యమేమిటో ఏ అధికారులు వారితో లోలోపల గూడుపుఠాణీలు జరిపి మరొకరి నోరు మూయించడానికి ఎంతెంత తీసుకున్నారో అదంతా చిదంబర రహస్యం..?అధికారుల అలసత్వమో..లేక చేతివాటమో..?అధికారుల తీరుపై మాత్రం పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. మార్కెట్టులు మార్చాలని కొత్త ప్రాంతాలలో ప్రజాధనంతో పనులు చేపించిన అధికారులు,ఈ నాలుగు మాసాలలో చదును చేయించిన ప్రాంతమంతా చెత్తాచెదారం కంపచెట్లు పెరిగిపోయి యధారాజా తథా ప్రజా అనేలా కనబడుతూ అధికారుల అలసత్వంవైపు కంపచెట్లు చూస్తున్నా..?కల్లులేని కబోదులుగా అధికారులు అటువైపు చూడడంకాదు కదా..?మార్కెట్టులు మార్చాలనే ఆలోచన చేయకపోవడం అధికారుల పనితనానికి సిగ్గుచేటుతనం. గతంలో కౌన్సిల్ తీర్మాణంలో కౌన్సిలర్లందరు ఆరోజు ఆమోదించినా,నేటివరకు సాధారణ కౌన్సిల్ సమావేశంలో ఏ కౌన్సిలర్ ఈ విషయం గురించి గళమెత్తకపోవడం విడ్డూరం. టెండర్లు దక్కించుకున్న వారు ఈరోజు వరకు సెక్యూరిటీ కింద పురపాలక సంఘానికి సెక్యూరిటీగా వారి ఆస్తులేమైనా పెట్టారో లేదో మరి అది అంతుచిక్కని ప్రశ్నగా మిగిలిపోయింది..?నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతూ అల్లాడిపోతున్న ప్రజలను చూసి ఏ నాయకుడు మాటలాడకపోవడం మౌనం వహించడంలో అంతర్యమేమిటని ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా నియమనిబంధనలు ఉల్లంఘించిన పాతవారు,పలుకుబడి ఉన్న వారు నడుపుతున్న టెండర్లను రద్దు చేసి నియమనిబంధనలు కాగితాలకే పరిమితం కాకుండ అందులో ఉన్న ప్రతి అక్షరం వాస్తవమేనని నిబంధనలు అతిక్రమించిన వారిపై అధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు,ప్రజాసంఘాల నాయకులు,రాజకీయ విశ్లేషకులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. గుత్తేదారులకు పైస్థాయి అధికారులు ఏ గుణపాఠం చెబుతారో లేక ఇదంతా షరామామూలే అంటూ తూతూమంత్రాలు వేసి నియమాలు మావి..నిబంధనలు మీవని..చేతివాటాలు ప్రదర్శిస్తారో పాఠకులు,నియోజకవర్గ ప్రజలు వేచిచూడాల్సిందే మరి..?

## ఉత్తమ సేవా పురస్కార గ్రహీతకు సత్కారం

**జూపాడుబంగ్లా, ఆగస్టు 16, ప్రభాతవార్త :** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నంద్యాల పోలీస్ పేరెడ్ గ్రౌండులో ఉప ముఖ్యమంత్రి షేక్ అంజాద్ బాష,జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీలు తహశీల్దార్ పుల్లయ్య యాదవ్ కు ఉత్తమ సేవాపురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ను స్థానిక కార్యాలయంలో రెవెన్యూ ఉద్యోగులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఉత్తమ సేవా పురస్కార గ్రహీత మాట్లాడుతూ సిబ్బంది కృషివల్ల తనకు ఈ అవార్డు దక్కిందన్నారు. కార్యాలయ సిబ్బంది, విఆర్ఓలు, సర్వేయర్లుకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్,ఆర్ఐలు శ్రీరంగారెడ్డి, నాగన్న, ఏఎస్ఓ హనుమంతు, విఆర్ఓలు అల్లావుద్దీన్, చంద్రశేఖర్ నాయుడు, శ్రీనివాసులు, బాలకృష్ణ, మమత, మౌలాభాష, సర్వేయర్లు షాహనా పర్వీన్, కుమార్, స్వామన్న, నాయకులు జంగాల పెద్దన్న, శివానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయుసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శికి సత్కారం

**బనగానపల్లెరూరల్,ఆగస్టు16,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలానికి చెందిన డి.బాలకృష్ణ ఏఐటీయుసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమితులయ్యారు.ఆయనను సీపీఐ నేతలు సంజీవులు,శివయ్య,ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు కలింగిరి రాముడు,ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నేతలు మంగళవారం సత్కరించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సంజీవులు,శివయ్య,రాముడులు మాట్లాడుతూ బాలకృష్ణ విద్యార్థి దశ నుంచి ఉద్యమాలకు ఆకర్షితుడై ఏఐఎస్ఎఫ్ జెండా మోశారని తెలిపారు.విద్యార్థి దశ నుండి అనేక సమస్యల పై పోరాటాలు చేస్తూ జిల్లా నేతల దృష్టిని ఆకర్షించి ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎంపికయ్యారని వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘానికి చెందిన పవన్ కళ్యాణ్,సురేష్,ఏఐటీయుసీ బనగానపల్లె కార్యదర్శి కుళాయి స్వామి, సీపీఐ నేత ఖాదర్,రైతు సంఘం నాయకుడు ఇమాం,ఇంకా పలువురు సీపీఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొర్రెలు,మేకలకు నట్టలనివారణ మందును తాపించాలి

**బనగానపల్లెరూరల్,ఆగస్టు16,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని చిన్నరాజుపాలెం తాండా గ్రామంలో గొర్రెలు మరియు మేకలకు నట్టలనివారణ మందు తాగించే కార్యక్రమాన్ని మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు మానసవీణ,సర్పంచ్ లక్ష్మిబాయిల చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మారుతి సకారామ్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మారుతి సకారామ్ మాట్లాడుతూ ఆగస్టు 16వ తేది నుంచి 30వ తేది వరకు గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందులు తాపిస్తున్నట్లు ఆయన తెలిపారు.పెంపకందారులు తప్పనిసరిగా తమ జీవాలకు నట్టలనివారణ మందు తాపించుకోవాలని సూచించారు.కుంటలలో నీళ్లు తాగడం,భూమికి దగ్గరగా ఉన్న గడ్డి తినడం వల్ల అంతర పరాన్న జీవులైన ఏలికపాములు,జలగలు,బద్దె పురుగు వల్ల నట్టల వ్యాధి వ్యాపిస్తుందన్నారు.గొర్రెల పెంపకందారులు నట్టల నివారణ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.పశువైద్యులు బ్రహ్మానందరెడ్డి, రామ్కుమాంరెడ్డి, శ్రీకాంత్రెడ్డి,లైవ్స్టాక్ అసిస్టెంట్ నీలకంఠం,కమల్,ఏహెచ్ఏ నారాయణ,గ్రామ నాయకులు ఈశ్వర్నాయక్,రమేష్ నాయక్ పాల్గొన్నారు.

## రైతుల ప్రయోజనాల కోసం పంటల నమోదు తప్పనిసరి

**అమడాల(కోవెలకుంట్ల)ఆగస్టు 16,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అదేశాల మేరకు రైతులు పంట నమోదును తప్పని సరిగా చేయించుకోవాలని ఎడిఎ నిరంజన్ చెప్పారు. మంగలవారము కోవెలకుంట్ల మండలంలోని అమడాల గ్రామంలో విఅర్ఓ, అర్బికె సిబ్బంది చేస్తున్న ఈక్రాప్ నమోదును ఎడిఎ పరిపీలించారు. ఈసందర్భముగా ఎడిఎ మాట్లాడుతూ రైతుల మేలు కోసం రాష్ట్రం ప్రభుత్వం అర్బికెల ద్వారా వారు సాగు చేసిన పంటలను తప్పని సరిగా నమోదు చేయించుకోవాలని చెప్పారు. వారు సాగు చేసిన పంటతో పాటు రైతుకు సంబందించిన సర్వేనెంబరు, అదారు నెంబరును అర్బికె సిబ్బందికి అందించాలని చెప్పారు. ఈక్రాప్ ద్వారా రైతులకు చాలా ప్రయోనాలు ఉన్నాయని చెప్పారు.పంట నష్టపరిహారము,అలాగే సున్నా వడ్డీ, మద్దతుధర, పంటల కొనుగోలుప్రామానికంగా ఉంటుందని చెప్పారు.ఈ క్రాప్ లేక పోతే రైతులకు ప్రభుత్వం అందించే ఏ పథకము వర్థించదని చెప్పారు.

## స్వాతంత్ర సమరయోదుల వారసులకు సన్మానం

**కోవెలకుంట్ల,ఆగస్టు 16,ప్రభాతవార్త :** 76వ స్వాతంత్ర దినోత్సవమును పురస్కరించుకుని స్వాతంత్ర సమరయోదుల వారసుకలు మానవతా సేవా సంస్థ మంగలవారము ఘనంగా సన్మానించింది.అందులో బాగంగా బివిసుబ్బారెడ్డి మనుమలు మాజీ యంపిపి బివిప్రసారెడ్డి, మార్కెట్ యాడు చైర్మన్ బివినాగార్జునరెడ్డిని అలాగే భట్టుపుల్లయ్య కుమారుడు రామచంద్రారాజును,అలాగే కానాల అంకిరెడ్డి కుమారుడ వెంకటరామిరెడ్డి, మనుమడు కానాలరవిని సన్మానించారు. ఈకార్యక్రమంలో మానవతా గౌరవాధ్యక్షులు వెంకటేశ్వర్వరెడ్డి జివిసుబ్బారెడ్డి జనార్దనశెట్టి పిసిఈశ్వరరెడ్డి కెనాగేశ్వరరావు, దాదురామసుబ్బారెడ్డి రోటరీ క్లబ్ అధ్యక్షులు బాలాజిసింగ్, తదితరులు పాల్గొన్నారు.

## పంటల నమోదును పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**కౌతాళం, ఆగస్టు16, ప్రభాతవార్త ;** మండలంలోని గుడికంబాలి, మరలి, కుంటళనూరు గ్రామంలో డివిజనల్ అధికారి, ఏడీఏ కె.అరుణకుమారి, ఏఓ శేషాద్రి గ్రామాల్లో పర్యటించారు. రైతులు సాగుచేసిన పంటలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ పంట నమోదు కార్యక్రమం ప్రతిరైతు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. అలాగే కుంబళనూరు గ్రామంలోని రైతుభరోసా కేంద్రాన్ని సందర్శించి ఆర్బీకేలో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సిబ్బంది ఆగస్టు 31వ తేదీలోపల పంటల నమోదు చేయించుకోవాలన్నారు. అన్ని రైతుభరోసా కేంద్రాల సిబ్బందిని మండల వ్యవసాయ అధికారి వారి కార్యాలయంలో సమావేశ పరిచి ఈ పంటల నమోదులో ఎటువంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వ్యవసాయ అధికారి, ఆయా గ్రామాల ఆర్బీకేల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగష్టు 23న బంద్ను విజయవంతం చేయండి..

**కల్లూరు, ఆగష్టు,16,ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగష్టు 23న జరిగే కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ శరత్కుమార్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాయి కుమార్ పిడిఎస్ యుజిల్లా నాయకులు రమణ పిలుపునిచ్చారు.మంగళవారం కల్లూరులోని స్థానిక సూర్యనారాయణ భవన్ సీపిఎం కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.వారు మాట్లాడుతూ విద్య రంగాన్ని చీకట్లో నెట్టే నూతన జాతీయ విద్యావిదానం 2020 తక్షణమే రద్దు చేయా లని డిమాండ్ చేశారు.3,4,5 తరగతులను హైస్కూల్లో విలీనంఆపి విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెం.84,85, 117 లను తక్షణమే రద్దు చేయాలని పేర్కొన్నారు.ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వాలని అన్నారు.ఈ డిమాండ్లతో ఆగష్టు 23న జరిగే కేజీ నుండి పీజీ వరకు జరిగే విద్యాసంస్థ బంద్ ను కల్లూరు మండలం లోని విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ పిడిఎస్యు నాయకులు శివ పవన్ మహేష్ గోపాల్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పంటనమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

**నందవరం, ఆగస్టు 16, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నందవరంతో పాటు ముగతి గ్రామంలో వ్యవసాయ సహాయ సంచాలకులు డా.మహమ్మద్ ఖాద్రీ, ఆర్బికె సిబ్బంది చేస్తున్న పంట నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటనమోదు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని వచ్చే నెల 5వ తేదిలోపల రైతులందరు పంటనమోదుచేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా పంటనమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారికి ఆదేశాలు జారీచేశారు. క్షేత్రస్థాయిలో పంటనమోదు సమయంలో వచ్చే సమస్యలు ఎప్పటికప్పుడు తెలియజేస్తు ఉండాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి స్రవంతి, విఏఏ త్రివేణి, నాగ్జిన్, ఎంపిఇఒ రామలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మగుండంలో మొక్కలు నాటే కార్యక్రమం

**వెల్దుర్తి,ఆగస్టు16,ప్రభాతవార్త :** స్థానిక శైవక్షేత్రమైన బ్రహ్మగుండంలో 75వ స్వాతంత్రదినోత్సవ వేడుకలను పురస్కరించుకొని డాక్టర్ సుధాకర్ తాళ్లపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ ఫర్టిలైజర్స్ వారి నిర్వహణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రహ్మగుండం ఆలయకమిటీ ఛైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి,మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి హాజరు కాగా వారికి ఫౌండేషన్ సభ్యులు పూలబోకెలు అందించారు.అతిథులు దేవాలయం ఆవరణలో 75 వివిధ రకాల మొక్కలు నాటి నీరు పోశారు.స్వచ్ఛందసంస్థ చేస్తున్నటువంటి కార్యక్రమాలపై ఫౌండేషన్ నిర్వాహకులను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు దాదిపోగు సుంకన్న,గ్రామసర్పంచ్ ముత్యాలశైలజదేవరాజ్,ఆలయ కమిటీ సభ్యులు అనిల్రెడ్డి,గట్టు ఆరిఫ్,దేవరాజ్,డేవిడ్,మల్లయ్య,ఫౌండేషన్ ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాతృమరణంపై డిఎంఅండ్ హెచ్ఓ విచారణ

**కర్నూలు న్యూసిటి, ఆగష్టు 16, ప్రభాతవార్త:** కర్నూలు పట్టణంలోని 78వ సచివాలయం అర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం షరీఫ్ నగర్లో ఉన్న నవనీత అనే మాతృ మరణంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.రామగిడ్డయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. వివరాల మేరకు జూలై 6వ తేదిన అమృత అసుపత్రిలో బిపి చికిత్సకొరకు వెళ్లింది. వారి అడ్మిషన్ చేర్చుకోలేదు. తరువాత జూలై 11న జనరల్ అసుపత్రిలో చేరింది. సిజరిన్ కాన్పుద్వారా ఆడశిశువుకు జన్మనిచ్చింది. 13వ తేది కార్డియామయోపతి కారణం వల్ల మరణించిందని తెలిపారు. ఈసందర్భంగా డిఎంఅండ్హెచ్ఓ మట్లాడుతూ ప్రమాదకర చిహ్నాలు కలిగిన గర్భవతులను కాన్పుతేదికి ఒకవారం ముందుగానే సమీప ప్రభుత్వ అసుపత్రి నందు అడ్మిషన్ చేయించి సత్వర మెరుగైన వైద్యసేవలు అందేలా చూడాలని వైదయ ఆరోగ్యసిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో డాక్టర్లు వెంకటరమణ, రత్నకుమారి, అనిత, లలిత కుమారి, ముజాయిల్, లిడియా ఆరోగ్యకార్యకర్తలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఓకేషనల్ బ్రిడ్జి కోర్సు ప్రాక్టికల్ పరీక్షలు

**నంద్యాల విద్యా, ఆగష్టు 16, ప్రభాతవార్త:** జిల్లాలోని ఒకేషనల్ బ్రిడ్జి కోర్సు ప్రాక్టికల్ పరీక్షలు 17, 18న కర్నూలులోని ఉస్మానియా కళాశాలలో నిర్వహించబడునని జిల్లా ఆర్ఐఓ గురువయ్యశెట్టి తెలిపారు.జనరల్ ప్రాక్టికల్ పరీక్షలు 17నటౌన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, వాసవీ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తామని అయా కళాశాలల ప్రిన్సిపాల్స్ సిద్ధంగా ఉండాలని ఆర్ఐఓ తెలిపారు. ఇంటర్ పబ్లిక్ పరీక్షల స్పాట్ వ్యాల్యుయేషన్కు వచ్చిన ఎగ్జామినర్స్ స్క్రూటినైజర్స్ అయా సబ్జెక్టులైన ఇంగ్లీషు, తెలుగు, సంస్కృతం, గణితం, కెమిస్ట్రి, సివిక్స్, బాటనీకి సంబంధించిన లెక్చరర్ అందరు పరీక్షలు దిద్దే సెంటర్ క్యాంపుకు బుదవారం తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. వారందరిని సంబంధిత ప్రిన్సిపాల్స్ పరీక్షలు దిద్దే కార్యక్రమానికి రిలివ్చేసి పంపాలని ఆర్ఐఓ పేర్కొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలల అవినీతిపై అధికారులకు పట్టదా?

**నంద్యాల హోస్పటల్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో జిల్లా విద్యాశాఖాధికారులు పూర్తిగా విఫలమయ్యారని పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి రఫీ, జిల్లాకార్యదర్శి నాగరాజు, బాషలు పేర్కొన్నారు. మంగళవారం డిఇఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. కార్పొరేట్ పాఠశాలలకు విద్యాశాఖ అధికారులు తొత్తులుగా మారారని అధిక ఫీజులు వసూలు చేస్తున్నా, పుస్తకాలకు పైసలు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులచేసినా జిల్లాలోని విద్యాశాఖాధికారులు మొద్దునిద్ర పాటిస్తున్నారని ఆరోపిస్తున్నారు. విద్యారంగ సమస్యలు పుట్టగొడుగుల్లా పుట్టుకువస్తున్న వాటి సమస్యలు పరిష్కరించడంతో విద్యాశాఖాధికారులు విఫలమయినట్లు తెలిపారు. జాతీయ విద్యావిధానం పేరుతో గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల్లోని 3, 4, 5 తరగతుల విద్యార్థులను ఇతర పాఠశాలలకు తరలించడం తగదన్నారు. ఖాళీగా ఉన్న 7 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే విద్యార్థులకు ఉచిత ట్యాబులు అందించాలని కోరారు. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ అనురాధకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో దస్తగిరి, నవీన్, నాని, కళ్యాణ్, రాజేష్, విజయ్, జిలాని, నరసింహులు, మోహన్, ప్రసాద్, చంద్ర, మనోహార్, జావేర్, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీశాఖ కార్యాలయాన్ని అకస్మిక తనకిచేసిన డిఎఫ్ఓ

**బండిఆత్మకూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త:** బండిఆత్మకూరు అటవీశాఖ కార్యాలయాన్ని డిఎఫ్ఓ వినీత్కుమార్ ఐఎఫ్ఎస్ అకస్మికంగా తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా డిఎఫ్ఓ మాట్లాడుతూ నల్లమల అడవి దేశంలోకెళ్ల అతిపెద్ద టైగర్ రిజర్వ ఫారెస్టు అనితెలిపారు. అటవీశాఖలోని నర్సరీ ద్వారా 20 వేల మొక్కలు నాటామన్నారు. అడవిలో వన్యమృగాలు వేటగాళ్ళ ఉచ్చులో పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అటవీసంపదను కాపాడాలని, అటవీశాఖ పరిరక్షణ చర్యలు తీసుకోవాలని అటవీక్షేత్రాధికారి నషీర్యూకు పలుసూచనలు చేశారు.

## అడవి గొర్రె మృతి

**బండిఆత్మకూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రామాపురం గ్రామ పొలిమేరల్లో కుక్కల దాడిలో అడవిగొర్రె మృతిచెందినట్లు అటవీశాఖ క్షేత్రాధికారి నషీర్యూ తెలిపారు. రామాపురం గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు కుక్కలు అడవిగొర్రెపై దాడిచేయడం జరిగిందని తెలిపిన వెంటనే సిబ్బందిని పంపి వెటర్నరీ డాక్టర్ అనుష అద్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించామన్నారు. కుక్కల దాడిలో అడవిగొర్రె మృతిచెందినట్లు డా.అనుష దృవీకరించారన్నారు. అనంతరం నర్సరీ ప్రాంతంలో దహనం చేయడం జరిగిందని తెలిపారు.

## సాంస్కృతిక కలలను కాపాడుకోవడం మన బాధ్యత

**నంద్యాల, ఆగష్టు 16, ప్రభాతవార్త:** బాలల్లో సాంస్కృతిక కళల పట్ల అభివృద్ధిని పెంచడం ఈ యాంత్రిక కంప్యూటర్ యుగంలో చాల అవసరమని కళారాధన నిర్వాహకులు పేర్కొన్నారు. కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాల్లో ఐఎంఎ లయన్స్క్లబ్ రోటరీ క్లబ్ సంయుక్త సహకారంతో దేశస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆగష్టు 1 నుంచి 15 వరకు మాతృభూమికి కళార్చన కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారంతో ముగిసిన ఈకార్యక్రమంఒల సాంస్కృతిక పోటీల ముగింపు ఉత్సవాలు టౌన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. కళారాధన అధ్యక్షులు డా.మధుసూధన్రావు, కార్యదర్శి రవికృష్ణ అధ్వర్యంలో జరిగాయి. ఎమ్మెల్సీ ఇసాక్బాష, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, లయన్స్క్లబ్ గవర్నర్ చంద్రప్రకాష్, రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా రామకృష్ణారెడ్డి, గురురాఘవేంద్ర సంస్థల చైర్మన్ దస్తగిరిరెడ్డి, శిల్పా మహిళా సహకార బ్యాంకు చైర్మన్ నాగిని రవిచంద్రారెడ్డి, విజయ్కుమార్శెట్టి, కాశీబట్ల శివప్రసాద్లు పాల్గొని ప్రసంగించారు. 20 సంవత్సరాలకు పైగా కళారాధన పేరుతో సాంస్కృతిక వైభవానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. 94 అంశాల్లో పోటీలు నిర్వహించి 400 బహుమతుల జ్ఞాపికలను విద్యార్థులకు అందజేశారు. సామాజిక చైతన్యం కల్గించే నాటకాలు రూపొందించి రాష్ట్ర, దేశవ్యాప్తంగా నిర్వహించడం నంద్యాల ఉత్సవాలు నిర్వహించడం గర్వకాణమని పేర్కొన్నారు. విద్యార్థులు దేశభక్తి, బృందనృతం, పాటల పోటీలు, అతిథులను విశేషంగా అకట్టుకున్నాయి. కార్యక్రమంలో విజయ్కుమార్శెట్టి, రామచంద్రారావు, రాజరావు, పరమేశ్వర్ రాజశేఖర్, ఎస్ఆర్ఎస్ ప్రసాద్, రవిప్రకాష్, శ్రీకాంత్, కశెట్టి చంద్రశేఖర్, డా.అనిల్కుమార్, డా.చంద్రశేఖర్, డా.ఫణి, నిచ్చెన మెట్ల సుబ్బరామయ్య, చంద్రమోహన్, కురా ప్రసాద్, డా.సహదేవుడు, డా.వినోద్, డా.భార్గవర్ధన్రెడ్డి, పోసిన సుబ్బరావు, ఎంపివి రమణయ్య, మనోహర్రెడ్డి, బౌసాని రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆధోని డ్రగ్ ఇన్స్పెక్టర్పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి

**కర్నూలు విద్య, ఆగష్టు 16, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనకుండా గైర్హాజరైన అధోని డ్రగ్ ఇన్స్పెక్టర్పై ప్రభుత్వం క్రమశిక్షన చర్యలు చేపట్టాలని బిజెవైఎం యువజన జిల్లా అధ్యక్షులు తలారి సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అజాదీకా అమృత్ మహోత్సవాల్లో దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించాలని అన్ని ప్రభుత్వశాఖల విభాగాలకు ప్రత్యేక ఉత్తర్వులు జారీచేశారు. అయితే జెండా అవిష్కరణ సమయంలో వివాదాస్పదంగా నిలబడిన డ్రగ్కార్యాలయంలో జెండా అవిష్కరణ చేయకపోవడం ప్రభుత్వ అదేశాలను తుంగలో తొక్కడమే అన్నారు. పోలీస్శాఖలో ఇన్స్పెక్టర్ హోదాతో సమానహోద కలిగిన డ్రగ్ ఇన్స్పెక్టర్ జెండా అవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. గతంలో కూడ ఈకార్యాలయంలో జెండా అవిష్కరణ చేయలేదని ఫిర్యాదుచేశామన్నారు. దేశభక్తిలేని అధికారులను సర్వీస్ నుంచి రిమూ చేయానలి లేనిపక్షంలో బిజెవైఎం అధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఉద్యమాన్ని చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పదాదికారి శ్రీనివాసచారి, జిల్లా ఉపాధ్యక్షులు శింగారం అరుణ్, కటికె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మహోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

**కర్నూలు విద్య, ఆగష్టు 16, ప్రభాతవార్త:** కర్నూలు పట్టణంలో గణేష్ ఉత్సవాలు ఈనెల 31 నుంచి ప్రారంభం అవుతున్నాయని అందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని గణేష్ ఉత్సవాల నిర్వాహణ కమిటీ సభ్యుడు సందడి సుధాకర్ తెలిపారు. గణేష్ఉత్సవాలు 9 రోజులు జరుపుకొని సెప్టెంబర్ 8వ తేదిన సామూహిక నిమజ్జన కార్యక్రమం చేస్తామన్నారు. ఊరేగింపు ఉదయం రాంబోట్ల దేవాలయం నుంచి ప్రారంభమై వినాయకఘాట్ దగ్గర నిమజ్జనోత్సవం జరుగుతుందన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఆజాదీకా అమృత్ ఉత్సవాలకు ఈగణేష్ ఉత్సవాలను అంకితం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉత్సవాలు జరుపుకునే స్థానిక ఉత్సవ కమిటీ సభ్యులు హైదవ సంస్కృతి ఉట్టిపడే విధంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చెన్నయ్య, నాగపాణి శ్రాస్తీ, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఈఓను సన్మానించిన ఉపసర్పంచు

**కోవెలకుంట్ల,అగస్టు 16,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల మేజరను పంచాయితీ కార్యనిర్వాహణాదికారి అయిన బాలాంజనేయులను ఉపసర్పంచు జిసిఆర్ సూర్యనారాయణరెడ్డి ఎపి యన్జిఓ సంఘం రాష్ట్రం మాజీ ఉపాధ్యాక్షులు గువ్వల రామకృష్ణారెడ్డిలు శాలువ కప్పి సన్మానించారు. అగస్టు 15న బాలాంజనేయులకు ఉత్తమ ఈఓ అవార్డు లబించింది.దీనితో అయనను మంగళవారము పంచాయితీ కార్యాలయలం శాలువ కప్పి సన్మానించారు.ఈకార్యక్రమంలో సచివాయల సిబ్బంది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి బుగ్గనను కలిసిన జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బుజ్జమ్మ



మంత్రి బుగ్గనను కలిసి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్

**ఆలూరు,ఆగస్టు 16,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలంలో నెలకొన్న సమస్యల గురించి ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి దృష్టికి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బుజ్జమ్మ తీసుకెళ్లారు. మంగళవారం కర్నూలు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరైన మంత్రి బుగ్గనను జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బుజ్జమ్మ కలిసి మండలంలోని సమస్యలు విన్నవించినట్లు తెలిపారు.

## గంగమ్మ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే రూ.లక్ష విరాళం



విరాళం అందజేస్తున్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి

**కౌతాళం, ఆగస్టు16, ప్రభాతవార్త ;** మండలంలోని మరలి గ్రామంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గంగమ్మ ఆలయ నిర్మాణానికి మంగళవారం రూ.లక్ష విరాళాన్ని గ్రామపెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తామని చెప్పారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమరేష, వెంకటరామిరెడ్డి, మండల నాయకులు ఆత్రేగౌడ, రామన్నగౌడ, మాబుసాబ్, భీమిరెడ్డి, ఎంఈఓ మెయినుద్దీన్, హాల్వి బసవ, చెన్నప్ప, వల్లూరు మరేగౌడ, బసప్ప, సోమశేఖర్, సిద్దేష్, పాల్ దినకరన్, పలుశాఖల అధికారులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇద్దరు విద్యార్థులకు గాయాలు



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దృశ్యం

**ఆదోనిటౌన్, ఆగస్టు16, ప్రభాతవార్త ;** పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల గాయాలపాలైన సంఘటన పరిసోముల్లాలోని ఓ ప్రయివేట్ పాఠశాలలో మంగళవారం చోటు చేసుకుంది. బాధితుల తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసిన వివరాల మేరకు.... నెహ్రూ మెమోరియల్ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు దీపక్, మణికంఠ ప్రతిరోజూ పరిసోముల్లా కాలనీలోని వెస్లీ పాఠశాలలోని ఏవన్ ట్యుటోరియల్‌లో ఉదయం ట్యూషన్‌కు వెళ్తారన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సోమవారం కట్టిన జాతీయ జెండాను తొలగించేందుకు వెళ్లిన విద్యార్థులకు విద్యుత్ తీగలు తగిలి ప్రమాదవశాత్తు గాయాలపాలయ్యారు. వెంటనే వారిని ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం వైద్యులు కర్నూలు రెఫర్ చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సిద్దార్థ డిగ్రీ కాలేజిలో ఉద్యోగ మేళా



ప్రిన్సిపల్ కమల సుజాత

**ఎమ్మిగనూరు క్రైం ఆగస్టు16 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు సిద్దార్థ కళాశాల వారి అధ్వర్యంలో జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతి, యువకులు 17 వ తేదిన ఉద్యోగ మేళా నిర్వహించడం జరుగుతుందని కళాశాల కరస్పాండెంట్ బి.వేణుగోపాల ఆచారి, ప్రిన్సిపల్ యస్.కమల సుజాత తెలిపారు. ప్రముఖ బ్యాంకు అయిన ఐసిఐసిఐ బ్యాంక్ నందు రిలేషన్‌షిప్ మేనేజర్‌గా పనిచేయ టానికి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు ఏదైనా డిగ్రీ లేదా బి.టెక్ విద్యార్హత కలిగిన వారు అర్హులని తెలిపారు. ఇంటర్వ్యూ ప్రాసెస్ ఫస్ట్ రౌండ్ ఈసి వ్రైటింగ్, సెకండ్ రౌండ్ రిటన్ టెస్ట్, థర్డ్ రౌండ్ హెచ్ ఆర్ రౌండ్ ఈ ఇంటర్వ్యూలకు 2017 నుంచి 2022 మధ్య ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన వారు అర్హులని కావున జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులు ఈ ఉద్యోగ మేళాకి హాజరై ఉపాధి పొందగలరని తెలియజేశారు. ఐసిఐసిఐ బ్యాంకు డ్రైవ్ నిర్వహకులు షేక్ కరీం పాల్గొన్నారు.

## వైభవంగా సుంకులమ్మ మాత వార్షికోత్సవ వేడుకలు



**ఆదోని,ఆగస్టు 16,ప్రభాతవార్త :** పట్టణంలోని కోట అశ్వత్‌నగర్‌లో పొలిమేర వద్ద ఉన్న శ్రీ కోట సుంకులమ్మ 10వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. పూజారి హనుమంతు ఆద్వర్యంలో శ్రీ కోట సుంకులమ్మ అవ్వ మాతకు పంచామృతాభిషేకం,మహామంగళారతి తదితర పూజలు నిర్వహించారు. అనంతరం మేళతాళాలు, డప్పులతో దూపదీప నైవేద్యాలతో విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ పూజారి జాలగర్ హనుమంతు మాట్లాడుతూ పట్టణ ప్రాంత ప్రజలందరు సురక్షితంగా,ఆయురారోగ్యాలు,అష్టయిశ్వర్యాలతో ఉండాలని ప్రజలకు పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఏడాది పొలిమేర వద్ద పూజా కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఏమి జరుగుతుంది?

# ఏమి జరగబోతుంది..

- అసిస్టెంట్ కమిషనర్‌కు, మేనేజర్‌కు మెమోలు జారీ
- అవినీతిపై బ్యానర్ ఏర్పాటుతో అధికారుల గుండెల్లో దడ
- కమిషనర్ చేపట్టిన ప్రక్షాళనకు కార్యాలయం అంతా గందరగోళం



నంద్యాల మునిసిపల్ కార్యాలయం

**నంద్యాల, ఆగష్టు 16, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా అయిన తరువాత మున్సిపల్ కార్యాలయంలో అవినీతి లుకలుకలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. మున్సిపల్ కమిషనర్‌గా 15 రోజుల కిందట బాధ్యతలు చేపట్టిన రవిచంద్రారెడ్డి కార్యాలయ ప్రక్షాళనకు పూనుకున్నారు. దీంతో అవినీతి అధికారుల్లో గుబులు మొదలయింది. గతంలో నలుగురిపై వివిధ రకాల అరోపణలు వచ్చాయి. ప్రస్తుతం ఉద్యోగుల విషయంలో మేనేజర్, అసిస్టెంట్ కమిషనర్‌కు, మున్సిపల్ కమిషనర్ మెమోలు జారీచేయడంతో ఒక్కసారిగా మున్సిపల్ కార్యాలయంలో గందరగోళం నెలకొంది. ఒకరిపై ఒకరు అరోపణలు చేసుకుంటూ బహిరంగ విమర్శలు దిగడం విశేషం. వివరాల్లోకి వెళ్లితే నంద్యాల పట్టణంలోని 42 వార్డుల్లోని సచివాలయ ఉద్యోగులు సుమారుగా 250 మంది విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో రెగ్యులర్ కాకముందే కొంత మంది సచివాలయ ఉద్యోగులు దీర్ఘకాలం సెలవుపెట్టి వెళ్లారు. రెగ్యులర్ అయ్యే సమయంలో వారు విధుల్లో చేరారు. ప్రొబిషన్ పిరియడ్ రెండు సంవత్సరాలు తరుగవాత డిపార్టుమెంట్ టెస్టులో పాసైన సచివాలయ ఉద్యోగులకు రెగ్యులర్ చేస్తామని వినికిడి రాష్ట్రవ్యాప్తంగా రావడంతో గత ఏడాది కాలంగా ఉద్యోగంలో లేనప్పటికి విధుల్లో చేరారు. సమస్య అంతా ఇక్కడే మొదలయింది. మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే ఓ సిబ్బంది సచివాలయ ఉద్యోగుల జీతాల బిల్లులు చేసేవాడు. నిబంధనల ప్రకారం బిల్లులు చేసిన తరువాత మేనేజర్, అసిస్టెంట్ కమిషర్ సంతకాల తరువాత కమిషనర్‌తో సంతకం పెట్టించి ట్రెజరీ కార్యాలయానికి పంపాల్సి ఉంటుంది. ఈ వ్యక్తి మేనేజర్, అసిస్టెంట్ కమిషనర్ సంతకాలు లేకుండా గత కొంతకాలంగా కమిషనర్ సంతకంతో జీతాల బిల్లు పంపేవారు. ఏడాదికాలంగా సెలవుల్లో ఉన్నవారికి సైతం ఒక్కొక్కరికి దగ్గర భారీగా పైకం వసూలుచేసి రెగ్యులర్ చేస్తామని చెప్పి ఏడాది కాలంగా సెలవుల్లో ఉన్నవారికి జీతాలు చెల్లిస్తామని చెప్పి అధికమొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు అరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై మున్సిపల్ కమిషనర్, గతంలో మేనేజర్‌కు, ప్రస్తుతం అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసుకు మెమో ఇవ్వడంతో గందరగోళం పరిస్థితి ఏర్పడింది. గతంలో కూడ విఆర్‌ఓకు మెమో ఇవ్వమంటే ఏకంగా ఆర్‌ఓకే మెమో ఇచ్చిన సంఘటన మున్సిపల్ కార్యాలయంలో చోటుచేసుకుంది. టౌన్ ప్లానింగ్ కార్యాలయంలో, ఇంజనీరింగ్ సెక్షన్‌లో, రెవిన్యూ డిపార్డుమెంట్‌లో అవినీతి విలయతాండవం చేస్తుంది. పైసలుఇవ్వందే కార్యాలయంలో ఫైలు కదలడం లేదన్న అరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసుకు మెమో ఇవ్వడంతో తాను ఎలాంటి తప్పుచేయలేదని మెమోను తిరస్కరించాడు. తప్పుచేసిన వారికి మెమో ఇవ్వాలి గానీ నిజాయితీగా 29 సంవత్సరాలు మున్సిపల్ డిపార్టుమెంట్‌లో పనిచేస్తున్న నాకు మెమో ఇవ్వడం తప్పుబట్టారు. జీతాల విషయంలో తప్పుచేసినట్లు బయట వ్యక్తులకు చెప్పి కార్యాలయ పరువును తీశారని అరోపించారు. రాత్రి సమయాల్లో కూడ విధులను నిర్వహిస్తున్నానని సంబంధిత క్లర్క్ రాత్రి సమయాల్లోనే సచివాలయ ఉద్యోగుల బిల్లులు చేయడం విశేషం అన్నారు. బిల్లుల విషయంలో నేను ఎలాంటి సంతకం చేయలేదని అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు విడియోను విడుదల చేశారు. దీనిపై మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా మాట్లాడుతూ కార్యాలయంలో జరుగుతున్న విషయాలను తమ దృష్టికి వచ్చిందని పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఈ విషయంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి దృష్టికి వెళ్లిందని ఆయన ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారో వేచిచూడాల్సి ఉంది.

## అను మంత్రాలయంలో ప్రత్యేక పూజలు చేసిన పీఠాధిపతి

- ముగిసిన శ్రీ రాఘవేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**మంత్రాలయం,ఆగస్టు 16,ప్రభాతవార్త:** మండల పరిధిలోని అను మంత్రాలయంలో(తుంగభద్ర)లో వెలసిన శ్రీరాఘవేంద్రస్వామికి మంగళవారం నిర్వహించిన ప్రత్యేక పూజలతో శ్రీ రాఘవేంద్రస్వామి 351వ ఆరాధన మహోత్సవాలు ఘనంగా ముగిశాయి.శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారికి పల్లకిసేవ,మహా మంగళ హారతి తదితర పూజలు నిర్వహించారు.ప్రాకారంలో అశేష భక్తుల మధ్య స్వామివారికి రథోత్సవం నిర్వహించారు.తరలివచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.ఈ వేడుకల్లో ఏపి నుండే కాక కర్ణాటక,తెలంగాణ,మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.ఈ సందర్భంగా బెంగళూరు పట్టణానికి చెందిన డాక్టర్ అరళు మలిగె పార్థసారథి చేసిన ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది.అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:ఈ ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా బెంగళూరు పట్టణానికి చెందిన విద్వాన్ శ్రీ బిఆర్ శ్రీనిధి చేసిన కర్ణాటక సంగీతం భక్తులను ఆకట్టుకుంది.చెన్నై పట్టణానికి చెందిన విద్వాన్ శ్రీవాస్త,విద్వాన్ జగన్నాథన్ చేసిన వీణ,వేణువదన కార్యక్రమం భక్తులను అలరించింది.అదేవిధంగా శివమొగ్గ పట్టణానికి చెందిన కుమారి శార్వి చేసిన భరతనాట్యం భక్తులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత,పండిత కేసరి రాజా ఎస్ గిరియాచార్,ఏఏఓ మాధవశెట్టి,మేనేజర్లు ఎస్‌కె శ్రీనివాస రావు,వెంకటేష్ జోషి,జోనల్ మేనేజర్ శ్రీపతిఆచార్, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి,పిఆర్‌ఓ వ్యాసరాజాచారి,ద్వారపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జనరంజక పాలన అందిస్తున్న ఘనత జగనన్నదే : ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



వెల్దుర్తిలో సంక్షేమ పథకాల కరపత్రం అందిస్తున్న పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

**వెల్దుర్తి, ఆగస్టు16,ప్రభాతవార్త :** రాష్ట్రంలో జనరంజకమైన పాలనను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(జగనన్న)కే దక్కుతుందని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని 7,8,9వ వార్డులో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి,రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరు కాగా రవిరెడ్డి,గ్రామసర్పంచ్ ముత్యాలశైలజదేవరాజ్,పట్టణ వైకాపా కార్యదర్శి వెంకటనాయుడు,పత్తికొండ మార్కెట్ వ్యవసాయకమిటీ డైరెక్టర్ జి.యస్.ఆరిఫ్,వైకాపా నాయకులు,కార్యకర్తలు,దివంగత చెరుకులపాడు లక్ష్మీనారాయణరెడ్డి అభిమానులు పూలు,బాణసంచాతో స్వాగతం పలికారు.గడపగడపకు ఎమ్మెల్యే తిరుగుతూ రాష్ట్రప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను వారికి అందించారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,గ్రామసర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,ఎంపిటిసిలు,డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్,ఏఓ అక్బర్‌బాష,ఎంఇఓ ఇందిర,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శోభారాణి,పంచాయతీ కార్యదర్శి జేమ్స్ కృపవరం,పిఎస్‌లు రాము,శ్రీనివాస్,వైకాపా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు,బొమ్మిరెడ్డిపల్లి మధుసూధన్‌రెడ్డి,ఎస్.బోయినపల్లి నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి,నార్లాపురం సర్పంచ్ కోటిరెడ్డి,సూదేపల్లి రామిరెడ్డి,వెంకటనాయుడు, జి.యస్.ఆరిఫ్,మాలిక్‌బాష,నాగిరెడ్డి,కలుగోట్ల రామాంజనేయులు,చెర్లకొత్తూరు సీతారామయ్య,శేఖర్‌చౌదరి,అంగన్‌వాడీటీచర్లు,ఆరోగ్యసిబ్బంది,ఆశాకార్యకర్తలు,విఏఏలు,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సక్షేమ పథకాలతో ప్రజలు జగనన్న పాలనకు జేజేలు కొడుతున్నారు

-2024 ఎన్నికల్లో వైసీపీదే విజయం



దివ్యాంగ బాలున్ని పెన్షన్ వస్తుందా అంటూ ప్రశ్నిస్తు పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శిల్పా

**నంద్యాల క్రైం, ఆగష్టు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో, జిల్లాలో రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందిస్తు వారి సంక్షేమానికి, వారి అభివృద్ధికి పాటు పడుతున్న జగనన్న మరోసారి గెలిపించుకునేందుకు ప్రజలు ఎంతో ఉత్సాహంతో ఉన్నారని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గడప గడప కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటి పరిధిలోని 23వ వార్డు నూనెపల్లె యందు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. వీధుల వెంట తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగ బాలుల వద్దకు వెళ్లి వారి పెన్షన్ అందుతున్న తీరు, క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. మహిళలు బ్రహ్మరథం పట్టారు. మహిళలను అడిగి సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. ఆ వార్డు ప్రజలు కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అక్కడే ఉన్న అధికారులను పిలిపించి వీటిని వెంటనే పరిస్కరించాలని అదేశించారు. ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగారు. మహిళలు కూడ ధీటుగా జగనన్న పాలన చాల అద్భుతంగా ఉందని మళ్లి జగనన్న పాలనే రావాలని మహిళలు కోరుకున్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వార్డు కౌన్సిలర్ రాజ్యలక్ష్మీ, దేశం సుదాకర్‌రెడ్డి, అమృతరాజ్, మురళీ, సాయి రామిరెడ్డి, వైసీపీ నాయకులు శ్రీనివాసులు, రమణగౌడ్, తిక్కన్నగౌడ్, మోహన్‌గౌడ్, నరసింహులు యాదవ్, చిన్ననరసింహులు, శేఖర్, మల్లయ్య, తోడ పార్థుడు, ఓబులేస్‌గౌడ్, సెలూన్‌బాబు యాదవ్, నటరాజ్ సచివాలయ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అయ్యా ఇది సచివాలయమేనా... ముఖ్యమంత్రి బొమ్మలేదు



బోర్డులేని సచివాలయం

**నందికొట్కూరు,ఆగష్టు 16,ప్రభాతవార్త:** అయ్యా ఇది సచివాలయమేనా నేను సారు వాళ్ళను కలసి నా సమస్యలు చెప్పుకోవాలి అంటూ ఓ మహిళా బోర్డులేని 14వ సచివాలయం సమీపంలో నిలబడి దారిన పోతున్న వ్యక్తిని అడగగా అవునమ్మ అదే అనగానే అక్కడ ముఖ్యమంత్రి బొమ్మలేదు కదా..ముఖ్యమంత్రి బొమ్మ ఉంటాది చూడు అదే సచివాలయం అని నాకు చెప్పారే అని ఆమె అడగడంతో అదే పోమ్మా అంటు ఆవ్యక్తి విసుక్కుంటు వెళ్లిపోయాడు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేరువలో పాలన అంటు అత్యంత ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి పట్టణాలతో పాటు గ్రామాలలో సైతం వార్డు సచివాలయాలను అద్దె భవనాలు మరి కొన్ని చోట్ల సొంత భవనాలు ఏర్పాటు చేసి అందుకు తగ్గ అన్ని శాఖల అధికారులను పూర్తిస్థాయిలో నియమించారు. సమయపాలన పాటిస్తు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఆదేశించారు. ప్రజలు సులభతరంగా సచివాలయాలను గుర్తించేందుకు అన్ని సచివాలయాలపై సి.యం.బొమ్మతో ఉన్న బోర్డులను ఏర్పాటు చేసి దానిపై సచివాలయం నెంబరును పెట్టారు. అయితే 14వ సచివాలయం వద్ద ఎలాంటి బోర్డు లేక పోవడంతో వివిధ పనుల మీద వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు సచివాలయం ఎక్కడ ఉందో అంటు వెతకాల్సిన పరిస్థితి ఏర్పడింది. కావున ఇప్పటికైన సంభంధిత అధికారులు సచివాలయం బోర్డును ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండ చూడాలని పలువురు కోరుతున్నారు. ఈ సచివాలయానికి అత్యంత సమీపంలో ఒక వైపు ఎమ్మెల్యే కార్యాలయం మరో వైపు మున్సిపల్ చైర్మన్ నివాసం ఉండడం కొసమెరుపు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం ; ఎమ్మెల్యే



పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తూ వివరిస్తున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

**ఆదోనిలీగల్, ఆగస్టు16, ప్రభాతవార్త ;** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని పట్టణంలోని 17, 18వ వార్డుల్లోని ఇంద్రానగర్, టీచర్స్ కాలనీ, ఎరుకల కాలనీల్లో నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా, ఏవైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికి అందజేస్తున్నారన్నారు. గ్రామంలోని లబ్ధిదారులకు అందిన పథకాల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం నేరుగా మీ ఖాతాలకు జమ చేయడం ద్వారా ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శక పాలన అందిస్తుందన్నారు. అన్నివర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల అన్నివర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మధుసూదన్, కార్పొరేషన్ డైరెక్టర్ మస్తాన్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కామాక్షి తిమ్మప్ప, వార్డు కౌన్సిలర్ చలపతి విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, మున్సిపల్ అధికారి మదన్ కృపాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, వైస్ చైర్మన్ గౌస్, హౌసింగ్ బోర్డు అధికారి మూర్తి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు మురళీరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, మాధవరెడ్డి, ఇస్మాయిల్, రామకృష్ణ, ఎరుకల నాగేష్, వెంకటేష్, తాయన్న, నాగరాజు, లక్ష్మీనారాయణ, చిన్నఈరన్న, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## 170 బ్యాగుల రేషన్ బియ్యం సీజ్



పట్టుబడ్డ బియ్యము వ్యాన్‌లతో సిఐ నాగరాజయాదవ్

**కోవెలకుంట్ల,అగస్టు 16,ప్రభాతవార్త :** కోట్లు ఖర్చు చేసి పేదలకు పంపినీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని దాలారులు యద్దేశ్చంగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్న సమయంలో వాటిని విజిలెన్సు సిఐ నాగరాజయాదవ్ చాకచక్యంగా పట్టుకుని సీజ్ చేశారు. మంగళవారము తెల్లవారు జామున కోవెలకుంట్ల పట్టణంలో రెండు వాహనాలకు సంబందించిన పేదల బియ్యము ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని పక్కా సమాచారము అందుకున్న విజిలెన్సు సిఐ నాగరాజయాదవ్ మారు వేశములో కూలీనాలీ చేసుకుంటున్న వ్యక్తులు లాగా లారీలకు ఎదురు పడి ఎంతో చాకచక్యముగా పట్టుకున్నారు. రెండు వాహనాల్లో బులోరో నెంబరు (ఏపి21యక్సు0950)మహేంద్రా నెంబరు (ఏపి 39యుఈ4258) నెంబరుగల వాహనాల్లో నిండుగా నింపుకుని వెల్లుతుండగా పట్టుకున్నట్లు సిఐ చెప్పారు. ఈ రెండు వాహనాల్లో 170బాగులు(95.80క్వింటాల్లు) సీజ్ చేశామని చెప్పారు. బియ్యముతో పాటు రెండు వాహనాలను డ్రైవర్లు ఇద్దరిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామన్నారు.ఇందులో వెంటకరాముడు డ్రైవరు,ఓనరు, అలాగే జివి వెంకటసుబ్బయ్య డ్రైవరు, వారితో పాటు శివయ్య మహేంద్ర ఓనరు, అలాగే సి.రామసుబ్బా ఒడ్డిలపై సెక్షన్ 177:22యుయస్ 420ఐపిసి సెక్షనర్ 7(1)విజిలెన్సు యాక్టు కింద కేసు నమోదు చేశామని సిఐ చెప్పారు.

## నీతి నిజాయితీ మారుపేరు కోట్ల విజయభాస్కర్‌రెడ్డి



**కల్లూరు. ఆగష్టు,16,ప్రభాతవార్త :** నీతినిజాయితీకి మారుపేరు స్వర్గీయ కోట్ల విజయభాస్కర్ రెడ్డి అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యం.సుధాకర్ బాబు ఆయన సేవలను కొనియాడారు.దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయ్‌భాస్కర్ రెడ్డి 102వ జయంతి వేడుకలను మంగళవారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా నాయకులు కార్యకర్తలు జిల్లా పార్టీ కార్యాలయంలో కోట్ల విజయ్‌భాస్కర్ నందలి కోట్ల కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా భావించి ప్రగతి పథంలో ఎన్నో మైలురాళ్లు సాధించి పల్లె పల్లెకు తాగునీరు సాగునీరు అందించడమే కాకుండా రోడ్లు గృహాలు విద్య వైద్య ఆరోగ్యం ప్రాధాన్యత ఇచ్చి రైతులకు భూమి హక్కు పత్రములను ఇచ్చిన ముఖ్యమంత్రి భారతదేశంలో కోట విజయభాస్కర్ రెడ్డి మొదటి వ్యక్తి అని తెలిపారు.పేదలకు రూ.1.9 పైసలకే కీలో బియ్యం పథకం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం ప్రవేశపెట్టిన ఘనత కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి కే దక్కుతుందన్నారు.రైతులకు రూ.50/-లకే విద్యుత్ అందించడమే కాకుండా బడుగు బలహీన వర్గాలకు శాశ్వత గృహ నిర్మాణాలు చేపట్టి మహిళల ఆత్మగౌవరం కోసం ఏకంగా సారాను నిషేదించి డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక సాధికారతకు కృషి చేశారన్నారు.సాగునీరు ప్రాజెక్టులకు కెసి కెనాల్ ఎల్ ఎల్ సి ఆధునీకరణ పనులకు వందల కోట్ల రూపాయలు మంజూరు చేయించారని తెలిపారు.రెండు సార్లు జిల్లా పరిషత్ చైర్మన్ ఐదు సార్లు శాసన సభ్యులుగా ఒక సారి శాసన మండలి సభ్యులుగా ఆరు సార్లు కర్నూలులో కసభ సభ్యులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు రెండు సార్లు ముఖ్యమంత్రి నాలుగు సార్లు కేంద్రమంత్రిగా సేవలు అందించిన ఘనత అని ఆయన పేర్కొన్నారు.

## బిఎస్‌పి కర్నూలు అసెంబ్లీ ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ ఇసాక్ ఎన్నిక



**కర్నూలు లీగల్,ఆగస్టు 16,ప్రభాతవార్త :** బిఎస్‌పి జిల్లా పార్టీ కార్యాలయం నందు కర్నూలు అసెంబ్లీ అధ్యక్షులు పి మురళీకృష్ణ అధ్యక్షతన కర్నూలు అసెంబ్లీ సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో కర్నూలు అసెంబ్లీ ఉపాధ్యక్షుడుగా మహమ్మద్ ఇసాక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు సుధాకర్ ప్రకటించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా కర్నూలు నియోజకవర్గ పరిధిలో బిఎస్‌పి పార్టీని బలోపేతం చేస్తూ ముందుకు పోవాలని అలాగే మహనీయులు పూలే-అంబేద్కర్ ఆలోచనావిధానం మాన్యవర్ కాన్షిరాం పనివిధానం, బెహన్ జీ కుమారీ మాయావతి నాయకత్వంలో బహుజనులందరు ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. అప్పుడే పీడిత కులాలకు రాజ్యాధికారం సిద్దిస్తుందని పేర్కొన్నారు. నూతనంగా నియామితులైన కె మధుకర్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీని కర్నూలు నియోజకవర్గంలో బలోపేతం చేసి తనవంతు కృషిని పార్టీకి సంపూర్ణంగా అందిస్తానని పేర్కొన్నారు. కర్నూలు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అరుణ్‌కుమార్,అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు మురళీకృష్ణ,నగర అధ్యక్షులు సాదిక్ అలీ,బివిఎఫ్ జిల్లా కన్వీనర్ బి రాజ్‌కుమార్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా గడపగడపకు మన ప్రభుత్వం

**గూడూరు,ఆగస్టు16,ప్రభాతవార్త:** గడప గడపకు మన ప్రభుత్వం నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగుతుంది. మంగళవారం గూడూరు మున్సిపల్ పరిధిలోని కౌన్సలర్ జింకల మహేశ్వరి వార్డులో ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్దిపై ప్రజలకు వివరించారు. ముందుగా మున్సిపాలిటి ఛైర్మెన్ జులుపాల వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మెన్లు పీఎన్ అస్లాం, బోయ లక్ష్మన్న, వైసీపి నేతలు జింకల కుమార్, జింకల నాగరాజు, పత్తి రంగడు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని, అర్హులైన ప్రతి లబ్దిదారుడు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. మీ ఇంటి వద్దకే వచ్చాం..సమస్యలు ఏమైన ఉంటే చెప్పండి అని స్థానికులను అడిగారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులతో మాట్లాడి త్వరితగా పరిస్కరిస్తాని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపి కౌన్సలర్లు కలాం భాష, కలీల్, దస్తగిరి, మద్దిలేటి, కో అప్షన్ సభ్యులు మధార్, మున్సిపల్ ఏఈ నరసింహులు, ఎంఈవో సునీలమ్మ, వ్యవసాయ అధికారి రాజవర్ధన్‌రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ నాయక్, పార్టి నాయకులు తదితరులు ఉన్నారు.

